# పాఠం 8



## ఒక్క బోధనాంశం

***సృష్టికర్తయైన దేవుడు నిజమైన దేవుడు***

సృష్టికర్తయైన దేవుడు నిజమైన దేవుడు

## బైబిలు కథ

***సృష్టికర్తయైన దేవుడు నిజమైన దేవుడు అని బోధించే కథను ఉపయోగించండి***

**శుభవార్త కథాపుస్తకం నాలుగు.** 2-17 పేజీలు. *ఆకాశంనుండి అగ్ని.*

పిల్లలకు *శుభవార్త కథాపుస్తకం నాలుగు*లోని చిత్రాలను చూపిస్తూ, వారికోసం 2-5 పేజీలలోని కథను చదవండి. 6 వ పేజీలోని అభినయ పదాలు చదువుతుండగా అభినయం చేయండి. ఉదాహరణ: 'ఇతర దేవుళ్ళకు పాడే ప్రజలు పాడుతూ (పాడుతున్నట్లు అభినయించండి), ప్రార్ధన చేస్తూ (ప్రార్ధన చేస్తున్నట్లు అభినయించండి), నాట్యమాడుతూ (నాట్యమాడుతున్నట్లు అభినయించండి), ఎగురుతూ (పైకి, కిందికి... పైకి, కిందికి... పైకి, కిందికి ఎగురుతున్నట్లు అభినయించండి) ఉండటం నేను చూస్తున్నాను.'

పిల్లలకు *శుభవార్త కథా పుస్తకం నాలుగు*లోని చిత్రాలను చూపిస్తూ, వారికోసం 7-9 పేజీలలోని కథను చదవండి. 10వ పేజీలోని అభినయ పదాలు మీరు చదువుతూ అభినయించండి. ఉదాహరణ: 'ఇతర దేవుళ్లకు పాడే ప్రజలు ఇంకా గట్టిగా ప్రార్ధన చేస్తూ (ఇంకా గట్టిగా ప్రార్ధనలు చేస్తున్నట్లు అభినయించండి), ఇంకా ఎక్కువసేపు నాట్యమాడుతూ (ఇంకా ఎక్కువసేపు నాట్యమాడుతున్నట్లు అభినయించండి), ఇంకా ఎత్తుగా ఎగురుతూ (పైకి, కిందికి...పైకి, కిందికి... పైకి, కిందికి ఇంకా ఎత్తుగా ఎగురుతున్నట్లు అభినయించండి) ఉండటం నేను చూస్తున్నాను.'

పిల్లలకు *శుభవార్త కథా పుస్తకం నాలుగు* లోని చిత్రాలను చూపిస్తూ, వారికోసం 11-12 పేజీలలోని కథను చదవండి. 13వ పేజీలోని అభినయ పదాలు మీరు చదువుతూ అభినయించండి. ఉదాహరణ: బలిపీఠం చుట్టూ నీళ్లు పోయటం (బావిలోనుండి నీళ్లు తోడుతున్నట్లు, ఒక కుండలో నీళ్లు మోసుకొస్తున్నట్లు, వాటిని మూడుసార్లు బలిపీఠం చుట్టూ పోస్తున్నట్లు అభినయించండి).

పిల్లలకు *శుభవార్త కథా పుస్తకం నాలుగు*లోని చిత్రాలను చూపిస్తూ, అభినయిస్తూ, వారికోసం 14-17 పేజీలలోని కథను చదవండి.

1, 2, 3 కథను ప్రారంభించండి...

# పాఠం 8



సృష్టికర్తయైన దేవుడు నిజమైన దేవుడు

**ప్రశ్నలు, జవాబుల పోటీ**

పిల్లల్ని కథకు సంబంధించిన ప్రశ్నలు అడగండి. పిల్లల్ని రెండు జట్టులుగా చేయండి. మొదటి జట్టును ఒక ప్రశ్న అడగండి. మొదటి జట్టులోఉన్న పిల్లలందరూ కలిసి ఒక్క జవాబునే నిర్ణయించుకొని ఉండాలి. వారు సరైన జవాబు ఇస్తే, అప్పుడు మీరు వారి జట్టుకు ఒక పాయింటు ఇవ్వండి. ఒక వేళ మొదటి జట్టు సరైన జవాబు ఇవ్వకపోతే, అదే ప్రశ్నను రెండవ జట్టును అడగండి. రెండవ జట్టులో ఉన్న పిల్లలందరూ కలిసి ఒక్క జవాబునే నిర్ణయించుకొని ఉండాలి. వారు సరైన జవాబును ఇస్తే, అప్పుడు మీరు వారి జట్టుకు ఒక పాయింటు ఇవ్వండి.

ఆ పాయింట్ల మొత్తాన్ని ఒక నల్లబల్ల మీద లేదా ఒక కాగితం ముక్క మీదగానీ రాసి ఉంచండి.

ఆ తర్వాత రెండవ జట్టును కథకు సంబంధించిన మరొక ప్రశ్నను అడగండి. రెండవ జట్టులో ఉన్న పిల్లలందరూ కలిసి ఒక్క జవాబునే నిర్ణయించుకొని ఉండాలి. వారు సరైన జవాబును ఇస్తే, అప్పుడు మీరు వారి జట్టుకు ఒక పాయింటు ఇవ్వండి. ఒకవేళ రెండవ జట్టు సరైన జవాబును ఇవ్వక పోతే, అదే ప్రశ్నను మొదటి జట్టును అడగండి. మొదటి జట్టులో ఉన్న పిల్లలందరూ కలిసి ఒక్క జవాబునే నిర్ణయించుకొని ఉండాలి. వారు సరైన జవాబును ఇస్తే, అప్పుడు మీరు వారి జట్టుకు ఒక పాయింటు  ఇవ్వండి. కథను గురించిన ఒక ప్రశ్నను ఒక జట్టును, తరువాత ప్రశ్నను మరో జట్టును, ఇలా మారుస్తూ అడగండి.

ఒక పిల్లవాడు తప్పు జవాబును ఇస్తే, మంచిగా ప్రయత్నించావు, అయితే ఆ జవాబుకోసం కాదు నేను చూస్తున్నది అని ప్రోత్సహించండి. ఒక పిల్లవాడు సరైన జవాబును ఇస్తే, ఔను! బాగా చెప్పావు! అని చెప్పండి.

ఇక్కడ మీరు అడగదగిన ప్రశ్నలు కొన్ని వాటి జవాబులతో ఉన్నాయి.

**ఏలియా ఎవరికి పాడాడు?** సృష్టికర్తయైన దేవునికి.

**ప్రజలు ఎవరికి పాడారు?** ఇతర దేవుళ్లకు.

**ఇతర దేవుళ్లు ఏమి చేశారు?** ఏమీ చేయలేదు.

**ఇతర దేవుళ్లు ఆకాశంనుండి అగ్నిని కిందికి తీసుకురాగలిగారా?** లేదు.

**సృష్టికర్తయైన దేవుడు ఆకాశంనుండి అగ్నిని కిందికి తీసుకురాగలిగాడా?** ఔను.

**ఇతర దేవుళ్లకు పాడే ప్రజలకు వారి దేవుళ్లు జవాబిచ్చారా?** లేదు.

**సృష్టికర్తయైన దేవునికి మాత్రమే పాడిన ఏలియాకు సృష్టికర్తయైన దేవుడు జవాబిచ్చాడా?** ఔను.


**ఈ కథనుండి సృష్టికర్తయైన దేవుని గురించి మీరు ఏమి నేర్చుకున్నారు?**

# పాఠం 8

మనం సృష్టికర్తయైన దేవునికి మాత్రమే పాడినప్పుడు ఆయన మనకు జవాబిస్తాడు.

ఆకాశంనుండి అగ్నిని కిందికి తీసుకురాగల శక్తి సృష్టికర్తయైన దేవునికి మాత్రమే ఉంది. సృష్టికర్తయైన దేవునికి మాత్రమే పాడండి (ఆరాధన చేయండి), ఎందుకంటే ఆయనే నిజమైన దేవుడు.

'సృష్టికర్తయైన దేవునికి మాత్రమే పాడండి' అంటే, 'సృష్టికర్తయైన దేవుణ్ణి మాత్రమే ఆరాధించండి' అని అర్థం అని వివరించండి.



## అభినయ పాట

***సృష్టికర్తయైన దేవుడు నిజమైన దేవుడు అని బోధించే అభినయ పాటను ఉపయోగించండి***

నాన నా - నాన నా - నాన నా (x2)
ఉత్తర దక్షిణ దిశలందు
యేసే గొప్ప దేవుండు

నాన నా - నాన నా - నాన నా (x2)
ఉత్తర దక్షిణ దిశలందు
నేనాయనను నా నోటితో స్తుతింతున్

## లక్ష్యపాఠం

***సృష్టికర్తయైన దేవుడు నిజమైన దేవుడు అని బోధించే లక్ష్యపాఠాన్ని ఉపయోగించండి***

సృష్టికర్తయైన దేవుడు నిజమైన దేవుడు

ఒక పిల్లవానిని మీకు సహాయకునిగా ఉండమనండి. ఆట నియమాలను వివరించండి.

మీరు (ఉపాధ్యాయుడు) ఒక పదాన్ని (ప్రతి ఒక్కరూ చూడగల, సృష్టికర్త సృష్టించిన ఒక దానిని) మీ సహాయకుడి చెవిలో నెమ్మదిగా చెప్పండి. అప్పుడు ఆ సహాయకుడు పిల్లలముందు నిలబడి, 'నేను ఇలాంటి ఒక దానిని (ఆ వస్తువు రంగును) చూస్తున్నాను' అని చెప్పాలి. *ఉదాహరణ:* సూర్యుడు అని నెమ్మదిగా చెప్పండి. అప్పుడు సహాయకుడు, 'నేను ఒక పసుపురంగులో ఉన్నదానిని చూస్తున్నాను' అని చెప్పాలి.

మిగతా పిల్లలు చుట్టూ చూసి, 'పసుపురంగులో ఉన్నది' అది ఏదో ఊహించాలి.

ఎవరైతే ముందు సరిగా ఊహిస్తారో వారు తర్వాత విడతకు సహాయకునిగా ఉంటారు.

పిల్లలకు ఆసక్తి కలిగినన్ని విడతలు చేయండి.

ఒకసారి అన్ని విడతలు పూర్తికాగానే, సృష్టికర్తయైన దేవుడే అన్నింటినీ సృష్టించాడని వివరించండి. సృష్టికర్తయైన దేవుడు మాత్రమే వీటిని సృష్టించాడు కాబట్టి సృష్టికర్తయైన దేవునికి మాత్రమే వీటిమీద అధికారం ఉంది. సృష్టికర్తయైన దేవునికి మాత్రమే అధికారం ఉంది కాబట్టి సృష్టికర్తయైన దేవుడు మాత్రమే నిజమైన దేవుడు!

# పాఠం 8

## బైబిలు కంఠస్థ వాక్యం ఆట

***సృష్టికర్తయైన దేవుడు నిజమైన దేవుడు అని బోధించే బైబిలు వాక్యాన్ని ఉపయోగించండి***



సృష్టికర్తయైన దేవునికే మరొక పేరు ప్రభువు అని వివరించండి.

**1 రాజులు 18:39** *'ప్రజలంతా ఇది చూశారు. వారు భూమి మీద సాగిలపడి. "యెహోవాయే దేవుడు! యెహోవాయే దేవుడు! అని స్తుతించసాగారు.'*

**ఉపకరణాలు:** 7 బూరలు, దారం, 7 రాళ్లు, శాశ్వతంగా నిలిచి ఉండే నల్లసిరా పెన్ను.

**చిత్రపదకేళి:** పిల్లల్ని ఏడు బూరలు ఊది, గాలి పోకుండా ప్రతిదానికి మూతిని కట్టివేయమని చెప్పండి. ప్రతి బూరను తీసుకొని, దానిమీద బైబిలు కంఠస్థ వాక్యం పదాలను రాసి, ఇక్కడ చూపించిన బొమ్మలను చిత్రించండి. చదవటం ఎలాగో పిల్లలు నేర్చుకొని ఉండకపోతే, పదాలకు బదులుగా చిత్రాలను ఉపయోగించండి.

పిల్లలలోనుండి ముందు నిలబడడానికి ఒక సహాయకుని ఎంచుకోండి. వాళ్ల వీపు తక్కినవాళ్లవైపు ఉంటుంది. మొదటి బూర పిల్లల మధ్య తిరుగుతూ ఉంటుంది. సహాయకుడు 'నిలిపివేయండి' అని చెప్పినప్పుడు, ఆ బూర ఎవరి దగ్గర ఉందో వారు దానిని ముందుకు తీసుకొని వచ్చి, బైబిలు కంఠస్థ వాక్య పదాల్ని చూపించి, బూరమీద ఉన్న చిత్రాన్ని కూడా చూపిస్తారు.

అలాగే 7 మంది పిల్లలు 7 బూరలూ సేకరించి, బైబిలు కంఠస్థ వాక్యం పదాలను, చిత్రాలను చూపిస్తూ పట్టుకునేవరకు దీనిని పునరుక్తం చేయాలి. ఆ 7 మంది పిల్లలు మిగిలిన గుంపువారితో కూర్చోగలిగేలా ప్రతి బూరను దారంతో కట్టి, బరువుకు ఒక రాయిని పెట్టండి. ఎవరు బైబిలు కంఠస్థ వాక్య పదాల్ని సరైన క్రమంలో పెట్టి, బైబిలు కంఠస్థ వాక్యాన్ని తయారు చేయగలరో అడగండి.

ఒక్కో బూరనే చూపిస్తూ పిల్లల్ని బైబిలు కంఠస్థ వాక్యాన్ని ప్రయత్నించి, ఊహించమనండి. వారు ఊహించలేకపోతే, కొద్ది సమయమిచ్చి, ఆ తర్వాత కేళిని పరిష్కరించటానికి కావలసిన సూచనలిచ్చి సహాయపడండి. బైబిలు కంఠస్థ వాక్యాన్ని చెబుతూ మూడు సార్లు పునరుక్తం చేయండి.

సృష్టికర్తయైన దేవుడు నిజమైన దేవుడు

## వాస్తవిక అన్వయింపు


***సృష్టికర్తయైన దేవుడు నిజమైన దేవుడు అని బోధించే వాస్తవిక అన్వయింపును ఉపయోగించండి***

సృష్టికర్తయైన దేవుడు నిజమైన దేవుడు. సృష్టికర్తయైన దేవుడు ఒకే ఒక్కడే ఆరాధనకు అర్హుడు, ఎందుకంటే, సృష్టికర్తయైన దేవుడే నిజమైన దేవుడు.

**సాక్ష్యమివ్వండి:** దేవుడు మీ ప్రార్థనకు జవాబిచ్చినప్పటి ఒక సాక్ష్యం.

**ప్రార్థన:** సృష్టికర్తవైన దేవా! నీవే నిజమైన దేవుడవని నాకు చూపించినందుకు నీకు కృతజ్ఞతలు. నీవు నన్ను ప్రేమిస్తున్నందుకు నీకు కృతజ్ఞతలు. నీవు నాకు జవాబు ఇచ్చినందుకు నీకు కృతజ్ఞతలు. ఆమేన్.

# పాఠం 9



## ఒక్క బోధనాంశం

***సృష్టికర్తయైన దేవుడిని మాత్రమే ఆరాధించండి***

## బైబిలు కథ

***సృష్టికర్తయైన దేవుడిని మాత్రమే ఆరాధించండి అని బోధించే కథను ఉపయోగించండి***

సృష్టికర్తయైన దేవుడిని మాత్రమే ఆరాధించండి

**శుభవార్త కథాపుస్తకం నాలుగు.** 18-32 పేజీలు. *అగ్ని వలయం*

పిల్లలతో కథని నాటకంగా ప్రదర్శించండి. మనమంతా కలిసి 'అగ్ని వలయం' అనే నాటకాన్ని ప్రదర్శించబోతున్నామని పిల్లలకు వివరించండి.

**నటులు:** కథకుడు, నాటక దర్శకుడు (ఉపాధ్యాయులైన మీరు). సృష్టికర్తయైన దేవుడులాగా ఒకరు (పిల్లల్లో ఒకరు). ముగ్గురు అబ్బాయిలు (పిల్లల్లో ముగ్గురు). రాజు (పిల్లల్లో ఒకరు). అగ్ని వలయం (అప్పటికి ఇంకా నాటకంలో నటులుగా లేని పిల్లలందరూ).

'అగ్ని వలయం'గా ఉన్న పిల్లలను ఒకరి చేతులు ఒకరు పట్టుకొని ఒక పెద్ద వలయంగా ఏర్పడమని చెప్పండి. కథకుడు (మీరు) కథను ప్రారంభించగానే చేతులు పట్టుకొనివున్న పిల్లలందరూ నెమ్మదిగా గుండ్రంగా తిరుగుతుంటారు. ఎవరైనా ఒకరు 'అగ్ని' అని అనగానే, వలయాకారంలో ఉన్న పిల్లలంతా వారి చేతులు పైకెత్తి 'వేడి, వేడి, వేడి' అని అంటారు. ఆరంభంలో కథకుడు, సృష్టికర్తయైన దేవుడు, రాజు, ముగ్గురు పిల్లలు వలయం (అగ్నివలయం) బయట ఉంటారు.


*శుభవార్త కథాపుస్తకం నాలుగు*లోనుండి 18-32 పేజీలలోని కథను చదివి, చెప్పండి. మీరు కథను చదివి చెబుతూ, నాటకంలో ఉన్న పిల్లలు వారి వారి పాత్రల్ని నటించటానికి వారికి దర్శకత్వం వహించండి. నటిస్తున్న పిల్లలు చదవగలిగి ఉంటే, వారు కథను అనుసరించి, వారి నటనకు ఉన్న పదాలను చదవటానికిగాను వారికి *శుభవార్త కథాపుస్తకం నాలుగు*ను ప్రతి ఒక్కరికీ ఒక ప్రతిని ఇవ్వండి.

*ఉదాహరణ:* మీరు 19వ పేజీ చదివి, 'రాజు ప్రజలతో ఇలా చెప్పటం నేను వింటున్నాను' అని రాజుగా నటిస్తున్న పిల్లవానివైపు చూపిస్తూ చెప్పండి. రాజుగా నటిస్తున్న పిల్లవాడు, 'బంగారు విగ్రహానికి పాడండి లేదా నేను మిమ్మల్ని అగ్నివలయంలో పడవేస్తాను' అని చదివి చెబుతాడు.

ఎవరైనా చదివి, 'అగ్ని' అని అనినప్పుడు, కథను ఆపి, వలయాకారంలో ఉన్న పిల్లలవైపు చూపించడం మర్చిపోవద్దు. వలయాకారంలో (అగ్నివలయంలాగా) ఉన్న పిల్లలు వారి చేతులను పైకెత్తి 'వేడి, వేడి, వేడి' అని అంటారు. వీరు దీనిని చేసిన తర్వాత, కథను చదివి చెప్పడం కొనసాగించండి.

# పాఠం 9





1, 2, 3 నాటకం ప్రారంభించండి...

అగ్ని వలయంగా ఉన్న పిల్లలు చేతులు పట్టుకొని వలయాకారంలో చుట్టూ తిరగటం ప్రారంభిస్తారు. కథను చదివి, చెప్పటం ప్రారంభించండి.

నాటకం పూర్తయిన తర్వాత, పిల్లల్ని కొన్ని ప్రశ్నలు అడగండి. ఒక పిల్లవాడు తప్పు జవాబును ఇస్తే, మంచిగా ప్రయత్నించావు, అయితే ఆ జవాబుకోసం కాదు నేను చూస్తున్నది అని ప్రోత్సహించండి.

**సృష్టికర్తయైన దేవుడిని మాత్రమే ఆరాధించండి**

ఒక పిల్లవాడు సరైన జవాబును ఇస్తే, ఔను! బాగా చెప్పావు! అని చెప్పండి. ఒక పిల్లవాడు సరైన జవాబును చెప్పేవరకూ మీరు అదే ప్రశ్నను అడుగుతూ ఉండండి.

ఇక్కడ కథను గురించి మీరు అడగదగిన కొన్ని ప్రశ్నలు ఉన్నాయి.

**ఎందుకు ముగ్గురు బాలురను రాజు అగ్నిలో పడవేశాడు?**
ఆ ముగ్గురు బాలురు బంగారు విగ్రహానికి పొడనందుకు.

**ఆ ముగ్గురు బాలుర్ని అగ్నిలో ఎవరు సందర్శించారు?**
సృష్టికర్తయైన దేవునిలాంటి ఒకతను.

**ముగ్గురు బాలురికి అగ్నిలో ఎందుకు హాని కలుగలేదు?**
సృష్టికర్తయైన దేవుడు వారిని రక్షించాడు.

**ఈ కథలో మనం సృష్టికర్తయైన దేవుని గురించి ఏమి నేర్చుకున్నాము?**
సృష్టికర్తయైన దేవుడికి మాత్రమే పొడేవారిని ఆయన కాపాడతాడు.
సృష్టికర్తయైన దేవుడే నిజమైన దేవుడు.
సృష్టికర్తయైన దేవుడిని మాత్రమే మేము ఆరాధిస్తాము.

## అభినయ పాట


***సృష్టికర్తయైన దేవుడిని మాత్రమే ఆరాధించండి అని బోధించే అభినయ పాటను ఉపయోగించండి***

మా సృష్టికర్త దేవా - మము సృజించినట్టి ప్రభువా (x2)
మా దేవ దేవ నీకే - మా వేల వేల స్తుతులు

మమ్ము కాయువాడ వీవే - మా రక్షకుండ వీవే
మా  సృష్టికర్త దేవా - మా వేల వేల స్తుతులు

మా సృష్టికర్త దేవా - మము సృజించినట్టి ప్రభువా (x2)
మా దేవ దేవ నీకే - మా వేల వేల స్తుతులు

# పాఠం 9




## లక్ష్యపాఠం

***సృష్టికర్తయైన దేవుడిని మాత్రమే ఆరాధించండి అని బోధించే లక్ష్య పాఠాన్ని ఉపయోగించండి***

ఇద్దరు పిల్లల్ని మీకు సహాయకులుగా ఉండమని అడగండి. ఒక పిల్లవాడు సృష్టికర్తయైన దేవుడిలా నటించబోతున్నాడని (ఆ పిల్లవాడివైపు చూపిస్తూ), ఇంకొక పిల్లవాడు ఇతర దేవుళ్లను ఆరాధించే వ్యక్తిగా నటించబోతున్నాడని (ఆ పిల్లవాడివైపు చూపిస్తూ) వివరించండి.


ఇప్పుడు ఇతర దేవుళ్లను ఆరాధిస్తున్నట్లు నటిస్తున్న పిల్లవానికి కళ్లగంతలు కట్టండి.

సహాయకులుగా ఉన్న ఆ ఇద్దరు పిల్లలనూ ఇతర పిల్లల ఎదుట నడవమని చెప్పండి. సృష్టికర్తయైన దేవునిలాగా నటిస్తున్న పిల్లవాడిని ఇతర దేవుళ్లను ఆరాధిస్తున్న పిల్లవాడి వెనక నడవమని చెప్పండి.

ఇతర దేవుళ్లను ఆరాధిస్తున్నట్లు నటిస్తున్న ఆ పిల్లవాడు చీకటిలో తప్పిపోయి, సృష్టికర్తయైన దేవుణ్ణి చూడలేకపోతున్నాడని వివరించండి.

మనం ఇతర దేవుళ్లను ఆరాధిస్తే ఇలాగే ఉంటుంది. మనం చీకటిలో తప్పిపోతాము.

కానీ సృష్టికర్తయైన దేవుడు చాలా దూరంలో లేడు. సృష్టికర్తయైన దేవుడు వారిని రక్షించాలనుకుంటున్నాడు, మనల్ని రక్షించటానికి ఎదురుచూస్తున్నాడు.




## బైబిలు కంఠస్థ వాక్యం ఆట

***సృష్టికర్తయైన దేవుడిని మాత్రమే ఆరాధించండి అని బోధించే బైబిలు వాక్యాన్ని ఉపయోగించండి***

**నిర్గమకాండం 20:3** *'నేను గాక వేరే దేవుళ్లు ఎవ్వరినీ మీరు ఆరాధించకూడదు.'* (అని సృష్టికర్తయైన దేవుడు చెబుతున్నాడు).

మీరు బైబిలు కంఠస్థ వాక్యాన్ని డ్రమ్ముల దరువు కనుగుణంగా ఒక లయతో పాడుతూ, పిల్లల్ని మీ (ఉపాధ్యాయుడి) తర్వాత పునరుక్తం చేయమని చెప్పండి.

ఉపాధ్యాయుడు: 'నన్ను గాక' పిల్లలు: 'నన్ను గాక'

ఉపాధ్యాయుడు: 'వేరే దేవుళ్లు' పిల్లలు: 'వేరే దేవుళ్లు'

ఉపాధ్యాయుడు: 'ఎవ్వరినీ' పిల్లలు: 'ఎవ్వరినీ'

ఉపాధ్యాయుడు: 'మీరు' పిల్లలు: 'మీరు'

ఉపాధ్యాయుడు: 'ఆరాధించకూడదు'. పిల్లలు: 'ఆరాధించకూడదు'.

ఉపాధ్యాయుడు: 'నిర్గమకాండం 20.' పిల్లలు: 'నిర్గమకాండం 20.'

ఉపాధ్యాయుడు: 'వాక్యం సంఖ్య 3!' పిల్లలు: 'వాక్యం సంఖ్య 3!'

పిల్లలు వాక్యాన్ని గుర్తు పెట్టుకునే వరకూ పునరుక్తం చేయండి.

# పాఠం 9

## వాస్తవిక అన్వయింపు

***సృష్టికర్తయైన దేవుడిని మాత్రమే ఆరాధించండి అని బోధించే వాస్తవిక అన్వయింపును ఉపయోగించండి***

సృష్టికర్తయైన దేవుడిని మాత్రమే ఆరాధించండి

సృష్టికర్తయైన దేవుడే నిజమైన దేవుడు. ఆయననే మనం ఆరాధిస్తాము. మనం ఇతర దేవుళ్లను ఆరాధించినప్పుడు మన జీవితంలో ఆధ్యాత్మిక చీకటి అలుముకుంటుంది. మనం ఇతర దేవుళ్లను ఆరాధించినప్పుడు చీకటిలో తప్పిపోతాము.

మనం నిజమైన దేవుడినే ఆరాధిస్తాము. ఆయన మన జీవితంలోనుండి ఆధ్యాత్మిక చీకటిని తీసివేస్తాడు. మనం నిజమైన దేవుడిని మాత్రమే ఆరాధిస్తాము, ఆయన మనలను ఆధ్యాత్మిక చీకటినుండి రక్షిస్తాడు.

**ప్రార్థన:** సృష్టికర్తవైన దేవా! నీవే నిజమైన దేవుడివని నాకు చూపించినందుకు నీకు కృతజ్ఞతలు. సృష్టికర్తవైన దేవా! నేను నిన్ను మాత్రమే ఆరాధిస్తాను. సృష్టికర్తవైన దేవా! నీవు నన్ను ప్రేమిస్తున్నందుకు నీకు కృతజ్ఞతలు. సృష్టికర్తవైన దేవా! చీకటిలో తప్పిపోకుండా నన్ను రక్షించినందుకు నీకు కృతజ్ఞతలు. ఆమేన్.

**బహుమతి:** *శుభవార్త కథాపుస్తకం నాలుగును* ప్రతి పిల్లవానికీ వారి సొంత ప్రతిని ఇవ్వండి. వారి *శుభవార్త కథాపుస్తకం నాలుగు* ప్రతిని చదవటానికి ప్రతి పిల్లవానికి సహాయపడండి.